# భీమదేవరపల్లి ప్రభుత్వ పాఠశాలకు రూ.50 వేల విలువైన వాటర్ కూలర్ విరాళం



**భీమదేవరపల్లి, జూలై 11:**-భీమదేవరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన చల్లని తాగునీరు అందించాలనే లక్ష్యంతో రూ.50 వేల విలువైన 80 లీటర్ల సామర్థ్యం గల బ్లూ స్టార్ వాటర్ కూలర్‌ను శనివారం నాడు దాతల సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమానికి మార్పాటి వెంకట రాజి రెడ్డి, మార్పాటి జయప్రకాశ్ రెడ్డి, మార్పాటి ప్రదీప్ రెడ్డి, మార్పాటి ప్రవీణ్ రెడ్డి ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని దాతలు అందించిన ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సమాజంలో మరింత మంది దాతలు విద్యాభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్. భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు సుధారాణి, ప్రదీప్ కుమార్, రాజేంద్రం, మోహన్, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొని దాతలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యార్థులు సైతం దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**కొత్తకొండ వీరభద్రుని సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు**



**భీమదేవరపల్లి జూలై 11:**- భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులు,కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోమ్ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను భీమదేవరపల్లి మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలవ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో స్వామివారికి విశేష అభిషేక పూజలు జరిపారు. బండి సంజయ్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, దేశ సేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షిస్తూ వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం, ముల్కనూర్ లోని అంబేద్కర్ చౌరస్తా లో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ, శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ చౌరస్తా పరిసరాల్లో పండుగ వాతావరణాన్ని తలపించేలా సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ... "తెలంగాణలో బీజేపీ బలోపేతానికి, ప్రజా సమస్యలపై పోరాటంలో అలుపెరగని శ్రామికుడిగా నిలిచిన మన ప్రియతమ నేత, కేంద్రమంత్రి శ్రీ బండి సంజయ్ జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉంది.ఆ వీరభద్ర స్వామి ఆశీస్సులతో, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో వారు దేశ ప్రజలకు, ముఖ్యంగా తెలంగాణ సమాజానికి మరింతగా సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నాము. నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండే సంజయ్ అన్నకు భీమదేవరపల్లి మండల ప్రజల, కార్యకర్తల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, రసూల్ పల్లె సర్పంచ్ బోయినీ మహేష్, గుండెల్లి సదానందం, పయ్యావుల రాజు, కంకణ సదానందం, మేకల రాజు, తీగల రాజు, శనిగరపు ఐలయ్య, లక్కిరెడ్డి మల్లారెడ్డి, ములుగు సంపత్, రామారావు భద్రయ్య, అయిత సాయి తేజ, దొంగల రానా ప్రతాప్, బొల్లంపల్లి శ్యామ్, సింగం రాజేందర్, రామారావు అర్జున్, గణేష్, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..ఎస్సై రాజు

**చైన్ స్నాచింగ్, బైక్ చోరీలపై ప్రజలకు సూచనలు**



వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాల్లో ఇటీవల చైన్ స్నాచింగ్‌లు, బైక్ చోరీలు పెరుగుతున్న నేపథ్యంలో భీమదేవరపల్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముల్కనూర్ ఎస్సై రాజు సూచించారు. ఈ మేరకు మండలంలోని సర్పంచ్‌లకు ప్రత్యేక సమాచారం పంపారు. ముఖ్యంగా మహిళలు ఉదయం, రాత్రి వేళల్లో బయటకు వెళ్లేటప్పుడు విలువైన బంగారు ఆభరణాలు ధరించవద్దని, జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజల భద్రత కోసం అందరూ పోలీసు శాఖకు సహకరించాలని ఎస్సై రాజు విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎల్కతుర్తి బిజెపి నాయకులు





**ఎల్కతుర్తి జులై 11 ప్రజా మంటలు :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఘనంగా కేంద్ర హోం సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ గారి జన్మదిన వేడుకలుఎల్కతుర్తి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కేంద్ర హోం సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ... ఒక సాధారణ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన బండి సంజయ్ కుమార్ గారు తన అంకితభావం, నిబద్ధత, నిరంతర పోరాట పటిమతో భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయిలో కీలక నాయకుడిగా ఎదిగి, నేడు కేంద్ర హోం సహాయ మంత్రిగా బాధ్యతలు నిర్వహించడం ప్రతి యువకుడికి స్ఫూర్తిదాయకమని అన్నారు.బండి సంజయ్ గారి ఆశయాలు, సిద్ధాంతాలు, ప్రజాసేవా తత్వాన్ని ఆదర్శంగా తీసుకొని పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ముందుండి పనిచేస్తామని తెలిపారు.అలాగే బండి సంజయ్ గారి అండదండలతో ఎల్కతుర్తి మండల అభివృద్ధికి మరింత కృషి చేస్తూ, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరవేసేందుకు నిరంతరం శ్రమిస్తామని పేర్కొన్నారు.జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి, కార్యకర్తలు, ప్రజలకు అరటిపండ్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమంలో సుమారు 50 మందికి పైగా బీజేపీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, మండల బాధ్యులు, జిల్లా నాయకులు పాల్గొని బండి సంజయ్ కుమార్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# హామీలు నెరవేర్చుతున్న వార్డ్ సభ్యురాలు

**నాలుగు వీధుల్లో సిసి రోడ్లు పూర్తి**

**మరిన్ని అభివృద్ధి పనులకు ప్రణాళిక**



సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు ప్రజలతో కలిసి సీసీ రోడ్ల పనులు ప్రారంభం చేస్తున్న "చుక్క లతశ్రీ - గంగారెడ్డి" 6:55 pm



పెన్షన్ దారులైన వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు వార్డ్ లోనే ఆధార్ లింక్ లైఫ్ సర్టిఫికెట్ ధృవీకరణ సేవలు 6:55 pm

**బుగ్గారం ( ప్రజా మంటలు) జులై 11 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని 11వ వార్డ్ సభ్యురాలు "చుక్క లతశ్రీ - గంగారెడ్డి" ఎన్నికల హామీలను నెరవేర్చుతున్నారు. తన వార్డ్ లో నాలుగు వీధుల యందు సి.సి. రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. మరిన్ని వీధులలో సీసీ రోడ్ల నిర్మాణం, రోడ్ల వెడల్పు, మురికి కాలువల నిర్మాణం, వీధి దీపాల స్తంభాలు, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి కోసం పక్కా ప్రణాళిక రూపొందించుకొన్నారు. ఇప్పటికే బుగ్గారం గ్రామ పంచాయతీ పాలక వర్గానికి, అధికారులకు తగు దరఖాస్తులు కూడా చేసి ఉన్నారు. వాటి సాధన కోసం నిత్యం కృషి చేస్తున్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక సర్పంచ్ నక్క రాజవ్వ - రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య - శ్రీనివాస్, తోటి పాలక వర్గం సభ్యులు, అధికారులు, బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యదర్శి యం.ఎ. అక్బర్ ల సహకారంతో తన 11వ వార్డులో ప్రజలకు కావలసిన అభివృద్ధి పనులన్నీ చేసి తీరుతానని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇరుకైన రోడ్ల వెడల్పు కోసం కూడా ఆయా వీధులలో గల ప్రజలతో ఇప్పటికే పలు సార్లు సమావేశాలు నిర్వహించారు. సంబంధిత అధికారులను సైతం వార్డు ప్రజల వద్దకే తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం సమీక్ష సమావేశాలు కూడా నిర్వహించారు. పెన్షన్ పొందుతున్న వార్డ్ ప్రజలతో పాటు గ్రామస్తులకు అందరికీ ఇంటివద్దకే సేవలు అందించి 100 ఆధార్ లింక్డ్ తో ఆన్ లైన్ లైఫ్ సర్టిఫికెట్ కార్యక్రమం పూర్తి చేయడంలో వారువంతు పాత్ర కూడా పోషించారు.త్వరలో ప్రతి ఇంటా ఇంకుడు గుంతల నిర్మాణం చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇండ్ల పరిసరాలలో గల ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలను తొలగించి చెట్లు నాటడం, ఫెర్టిలైజర్ మందులు వాడకుండా వార్డ్ లోని ప్రతి ఇంటి పరిసరాలలో కూరగాయలను పండించడం కోసం కృషి చేస్తామన్నారు. ప్రజలు అనారోగ్యాల పాలు కాకుండా దోమల నివారణ కోసం తగు జాగ్రత్త చర్యలు చేపట్టడం లాంటి కార్యక్రమాలు కూడా వార్డులో నిర్వహించనున్నట్లు వివరించారు.

# టీజేఏసీ ఉద్యమకారులు జూలై 16న కేకే కమిటీ సమావేశానికి హాజరుకావాలి

**తెలంగాణ జేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు**



**హైదరాబాద్, జూలై 11 (ప్రజా మంటలు):** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో 2014కు ముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లా తెలంగాణ జేఏసీ (టీజేఏసీ)లో వివిధ హోదాల్లో పనిచేసిన ఉద్యమకారులందరూ ఈ నెల 16న హైదరాబాద్‌లోని అమరుల జ్యోతి కార్యాలయంలో నిర్వహించనున్న ఉద్యమకారుల గుర్తింపు కమిటీ (కేకే కమిటీ) సమావేశానికి తప్పనిసరిగా హాజరుకావాలని తెలంగాణ జేఏసీ ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జేఏసీ శ్రేణుల వివరాలను నమోదు చేసి, ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను మరింత పారదర్శకంగా చేపట్టే ఉద్దేశంతో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశానికి 2014కు ముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లా టీజేఏసీలో పనిచేసిన జిల్లా కమిటీ సభ్యులు, కో-చైర్మన్లు, కో-కన్వీనర్లు, అధికార ప్రతినిధులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు తప్పనిసరిగా హాజరై తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ఉద్యమంలో సేవలందించిన ప్రతి ఉద్యమకారుడికి తగిన గుర్తింపు లభించేలా ఈ సమావేశం దోహదపడుతుందని పేర్కొంటూ, సంబంధిత నాయకులు, కార్యకర్తలు సమయానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జక్కోజు వెంకటేశ్వర్లు కోరారు.

# పిల్లలకు మీరే తొలి ట్రాఫిక్ గురువులు

**ఆల్వాల్‌లో పోలీసుల అవగాహన**



**ఆల్వాల్, జూలై 11 (ప్రజా మంటలు) :** మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, డీసీపీ కె. రాహుల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆల్వాల్‌లోని శ్రీ నారాయణ విద్యా భవన్‌లో శనివారం 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించడంలో తల్లిదండ్రుల పాత్ర కీలమని, పిల్లలు తమ తల్లిదండ్రుల ప్రవర్తననే అనుసరిస్తారని అధికారులు స్పష్టం చేశారు.ట్రైముల్ఘెర్రీ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు మాట్లాడుతూ.. రోడ్డు క్రమశిక్షణ అనేది ఇంటి నుంచే మొదలవుతుందని, తల్లిదండ్రులు స్వయంగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే పిల్లల్లో మార్పు వస్తుందని పేర్కొన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లు వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ ఉపయోగించడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరించారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, హెల్మెట్ మరియు సీటు బెల్ట్ వినియోగం ప్రాణరక్షణకు ఎంతటి రక్షణ కవచమో తల్లిదండ్రులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు పి. బి. రవీంద్రనాథన్, జనరల్ సెక్రటరీ ఎం. పద్మనాభన్, ఎడ్యుకేషనల్ సెక్రటరీ రీనా విజయచంద్రన్, ప్రిన్సిపాల్ కె. వి. రాఘవాచార్యులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు. రోడ్డు భద్రతపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్న తల్లిదండ్రులు, పోలీసుల ఈ అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు.

# ఓటు హక్కు అత్యంత విలువైనది

**ఆదం సంతోష్ కుమార్**



**సికింద్రాబాద్, జూలై 11 ( ప్రజామంటలు) :** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగస్వాములు కావాలని సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదం సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని 17వ నంబర్ పోలింగ్ స్టేషన్‌లో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ఓటు మ్యాప్ ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా పూర్తి చేశారు.ఈ ఫారాన్ని డిప్యూటీ జోనల్ కమిషనర్ జ్యోతి, మారేడ్‌పల్లి తాసిల్దార్ అస్మతుల్లా ఖాన్, బీఎల్ఓ సూపర్‌వైజర్లు రాజేందర్, సతీష్‌ల సమక్షంలో బీఎల్ఓ రెహానాకు అందజేసి రశీదు (అక్నాలెడ్జ్‌మెంట్) తీసుకున్నారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. అధికారులు అందజేసే ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు తప్పనిసరిగా పూర్తి చేసి తిరిగి సమర్పించాలని, అప్పుడే ఓటు హక్కు పరిరక్షించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు గంట రాజు సాగర్, బీఎల్ఏ ఖాదర్, సూపర్‌వైజర్లు భూపతి హరి, మంద సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల సహాయార్థం హెల్ప్ డెస్క్ కేంద్రం ప్రారంభం





**బన్సీలాల్‌పేట్, జూలై 11 (ప్రజా మంటలు):** కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఐఆర్ 2026) ప్రక్రియలో భాగంగా ఓటర్ల సహాయార్థం బన్సీలాల్‌పేట్ డివిజన్ సీసీ నగర్‌లో శనివారం హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని ప్రారంభించారు. అధికారులు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను పూరించడంలో స్థానికులకు అవగాహన కల్పించేందుకు, బీజేపీ సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి ఆదేశాల మేరకు సనత్‌నగర్ నియోజకవర్గ మైనారిటీ మోర్చా కన్వీనర్ కిరీట ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర యువ నాయకుడు మర్రి పురురవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారాలను పూరించడంలో ఇబ్బందులు పడుతున్న ఓటర్లు ఈ హెల్ప్ డెస్క్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు ప్రవీణ్ కుమార్ గౌడ్, సాయి కుమార్, గుంటి సత్యనారాయణ, బి. వికాస్, కె. నరేష్, పార్శి పరమేశ్, సగత్ వాళ్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ పోలీస్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, (ప్రజా మంటలు) జులై 11:** తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్, హైదరాబాద్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీ వర్గాలకు (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన్, పార్సీ, బౌద్ధ) చెందిన అర్హులైన అభ్యర్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వ (7437) సబ్-ఇన్స్పెక్టర్, పోలీసు కానిస్టేబుల్ పోస్టుల కోసం నోటిఫికేషన్ ఇవ్వబోతుంది. ఇట్టి పరీక్ష కోసం ఉచిత కోచింగ్ నిర్వహించ బడుతుందని జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, జగిత్యాల కె.వై.ప్రసాద్ శనివారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.దీని ద్వారా జరల్ స్టడీస్, అరిథ్మటిక్ ఎబిలిటీ, రీజనింగ్, ఇంగ్లిష్, తెలుగు/ఉర్దు, ఫిజికల్ ఫిట్ నెస్స్ అక్టివిటీ కోచింగ్ ఇవ్వబడుతుందన్నారు.ముఖ్యమైన తేదీలు:దరఖాస్తుల ప్రారంభ తేదీ : 07-07-2026దరఖాస్తు సమర్పణకు చివరి తేదీ: 13-07-2026,తరగతుల ప్రారంభ తేదీ: 15-07-2026శిక్షణ పొందే అభ్యర్థుల సంఖ్య :సబ్-ఇన్స్పెక్టర్ శిక్షణ : (50) సీట్లుపోలీసు కానిస్టేబుల్ శిక్షణ: (100) సీట్లుఅభ్యర్థుల ఎంపిక విద్యా అర్హత మెరిట్ ఆధారంగా జరుగుతుందన్నారు.అభ్యర్థులు అధికారిక వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తును సమర్పించవచ్చునని పేర్కొన్నారు.అవసరమైన ధృవపత్రాలు:పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్హతల జిరాక్స్ ప్రతులుఆధార్ కార్డు జిరాక్స్ ౦ందు పాస్పోర్ట్ సైజు ఫోటోలుదరఖాస్తు సమర్పణచేయవలసిన కార్యాలయం : తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రాంగణం, ఇంటర్మీడియట్ బోర్డు వెనుక, యం.ఎ.యం. క్యాంపస్, శ్రీ బాలాజీ ఎనక్లేవ్, గోషా మహల్, నాంపల్లి, హైదరాబాద్ - 500001.మరిన్ని వివరాలకు పని దినాలలో 10.30 నుండి 5.00 వరకు 040-23236112, మొబైల్ నెం.9059050062 లలో సంప్రదించవచ్చునని సూచించారు. ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకొని ప్రభుత్వ ఉద్యోగాల సాధన కోసం తమ సన్నద్ధతను మరింత బలోపేతం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఇబ్రహీంపట్నం మండల మోర్చా అధ్యక్షుల నియమీకం

**ఇబ్రహీంపట్నం జూలై 11 (ప్రజా మంటలు దగ్గుల అశోక్) :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఆదేశాల మేరకు పార్టీ నిర్మాణంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండల మోర్చా అధ్యక్షులను నియమిచడం జరిగింది భారతీయ జనతా పార్టీ బలోపేతానికి పాటుపడాలని ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి అన్నారు, బీజేవైఎం మండల అధ్యక్షునిగ బోడ నవీన్ రెడ్డి , కిసాన్ మోర్చా అధ్యక్షునిగ పుప్పాల మహేష్ , ఓబీసీ మోర్చా అధ్యక్షునిగ మాలేపు శ్రీనివాస్ , ఎస్సీ మోర్చా అధ్యక్షునిగ తిమ్మాని సురేష్ , ఎస్టి మోర్చా అధ్యక్షునిగ భూక్యా దేవీలాల్ నాయక్ ను నియమిచడం జరిగింది.



BAI LINGAREDDY

Ex. MPTC

బాయి లింగారెడ్డి


Ex. MPTC

Cell: 99497 49195

[illegible]

# నేడు కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ప్రకటన**



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, ( ప్రజా మంటలు) జూలై,11 :** జగిత్యాల జిల్లాలో నూతనంగా ఏర్పాటు కానున్న కేంద్రీయ విద్యాలయం శాశ్వత భవన నిర్మాణానికి 2026 జూలై 12వ తేదీ (ఆదివారం) ఉదయం 11.00 గంటలకు చల్‌గల్ గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమ, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేయనున్నారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత ఉ వస్త్ర పరిశ్రమల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కోరుట్ల శాసనసభ సభ్యులు సంజయ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారు.నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి విశిష్ట అతిథిగా హాజరవుతుండగా, జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు దివకొండ దామోదర్ రావు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, శాసన మండలి సభ్యులు, శాసన సభ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, కేంద్రీయ విద్యాలయ సంఘటన హైదరాబాద్ రీజియన్ ఉప కమిషనర్ సంతోష్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొననున్నారు.జిల్లాలో నాణ్యమైన కేంద్ర విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు జగిత్యాల జిల్లా కు ఒక మైలురాయిగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన ఈ ప్రకటన ద్వారా కోరారు.

# మాజీమంత్రి రాజేశాం గౌడ్ ను పరామర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మజి జిల్లా జడ్జ్ బలరాం



**హైదరాబాద్, జూలై 11 (ప్రజామంటలు):** ఇటీవల మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్న మాజీ సీనియర్ మంత్రి, తెలంగాణ తొలి రాష్ట్ర ఆర్థిక సంఘం (ఫైనాన్స్ కమిషన్) మాజీ చైర్మన్ గోడిశెల రాజేశం గౌడ్‌ను శనివారం పలువురు ప్రముఖులు ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు.మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ రాజేశం గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని మునుపటిలాగే ప్రజాసేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన రాజేశం గౌడ్ యువ నాయకత్వానికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అదే సందర్భంగా రిటైర్డ్ జడ్జి బలరాం--పద్మావతి దంపతులు, తుల గంగవ్వ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షుడు డా. తుల రాజేందర్ కుమార్ (అడ్వకేట్), ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి కూడా రాజేశం గౌడ్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని ప్రజాసేవలో తిరిగి చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.పరామర్శకు వచ్చిన మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ జడ్జి బలరాం--పద్మావతి దంపతులు, డా. తుల రాజేందర్ కుమార్, ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డికి గోడిశెల రాజేశం గౌడ్ కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి ఆప్యాయతకు ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మీట్ కు ఎంపికైన వెల్లుల్ల విద్యార్థిని




**మెట్టుపల్లి జూలై 11 (ప్రజా మంటలు దగ్గుల అశోక్ ) :** ఈ నెల18న మెదక్ లోని ఇందిరాగాంధీ స్టేడియంలో జరుగనున్న 4 వ తెలంగాణ రాష్ట్ర మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ అథ్లెటిక్స్ మీట్ లో జగిత్యాల జిల్లా నుండి పాల్గొనుటకు శనివారం రోజున జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోరుట్ల లోని మినీ స్టేడియంలో వివిధ విభాగాలలో సెలక్షన్స్ నిర్వహించగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్లుల్ల విద్యార్థిని మోక్ష 1000 మీటర్ పరుగు పందెం లో" ప్రథమ "స్థానం సాధించి రాష్ట్ర స్థాయి కి ఎంపికయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ మెడల్, సర్టిఫికెట్ తో అభినందించారు.ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి పాల్గొన్నారు.

# డా. చక్రధర్ తల్లిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాలటౌన్, (ప్రజా మంటలు) జూలై 11:** జగిత్యాల ప్రముఖ ఎండీ ఫిజీషియన్ డా. చక్రధర్ తల్లి మీనాక్షి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా మీనాక్షి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆమెకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని కుటుంబ సభ్యులకు సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ, సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి గారు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా ఎమ్మెల్యేతో కలిసి ఉన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మాసాయిపేట్ లో" వంట గది "(కిచెన్ షెడ్ )ప్రారంభం



**మెట్టుపల్లి జూలై 11 (ప్రజా మంటలు దగ్గుల అశోక్ ) :** శనివారం రోజున వెల్లుల్ల గ్రామ పంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మాసాయిపేట్ లో" వంట గది "(కిచెన్ షెడ్ ) ని గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి, మండల విద్యాధికారిని కొండ కనకతార ప్రారంభించారు.ఇంతవరకు ఆరుబయట అనేక అవస్థలతో మధ్యాహ్న భోజనం వండడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వం పాఠశాలల్లో అనేక మౌళిక వసతులు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజశేఖరరెడ్డి, స్థానిక వార్డ్ సభ్యులు రాజరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగ ప్రసాద్, పంచాయతీ ఈఓ నారాయణ, సి ఆర్ పి లక్ష్మి లు పాల్గొన్నారు.

## బీజేపీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడిగా మాచర్ల కుమారస్వామి నియామకం



భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట జిల్లా కమిటీని శనివారం పార్టీ ప్రకటించింది. ఈ కమిటీలో జిల్లా ఉపాధ్యక్షుడిగా భీమదేవరపల్లి మాచర్ల కుమారస్వామి నియమించినట్లు సంబంధిత నాయకులు తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించినందుకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, అలాగే రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వానికి మాచర్ల కుమారస్వామి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "ఇది బాధ్యత కాదు... నాపై ఉంచిన నమ్మకం. ఈ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, కార్యకర్తలకు అండగా నిలవడంలో, ప్రజలకు అందుబాటులో ఉంటూ అంకితభావంతో పనిచేస్తాను" అని ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ మానవత్వం

**ఫుట్‌పాత్‌పై అనాథ మహిళకు ఆశ్రయం**



**సికింద్రాబాద్, జూలై 11(ప్రజా మంటలు):** రోడ్డు పక్కన నడవలేని స్థితిలో దీనంగా పడి ఉన్న ఓ అనాథ మహిళను చేరదీసి చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ (ఎస్హెచ్ఓ) వి. రామకృష్ణ తన మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం ఆయన చిలకలగూడ పోలీస్ స్టేషన్ నుండి అధికారిక పని నిమిత్తం గాంధీ ఆసుపత్రికి వెళ్తుండగా, గాంధీ మెట్రో స్టేషన్ కింద ఉన్న ఫుట్‌పాత్‌పై ఒక మహిళ దీనస్థితిలో పడుకుని ఉండటాన్ని గమనించారు. వెంటనే ఆమె వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఆమె తన పేరు రమాదేవి అని, కుడి కాలికి తీవ్రమైన గాయం కావడంతో నడవలేకపోతున్నానని ఇన్‌స్పెక్టర్‌కు తెలిపింది. తాను ఫుట్‌పాత్‌లపైనే ఉంటూ భిక్షాటన చేసుకుని జీవిస్తున్నానని, తనకు ఏదైనా ఆశ్రయం కల్పించాలని ఆమె వేడుకుంది. రమాదేవి పరిస్థితికి చలించిపోయిన ఎస్హెచ్ఓ రామకృష్ణ వెంటనే స్పందించారు. తన సిబ్బంది అయిన ఎస్సై చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ పూస శ్రీనివాస్, రమణయ్యలను పిలిపించి, ఆమెను సురక్షితంగా బోయిగూడలోని 'మిషనరీస్ ఆఫ్ చారిటీ' హోమ్‌కు తరలించారు. ఆపదలో ఉన్న మహిళకు తక్షణమే ఆశ్రయం కల్పించి అండగా నిలిచిన చిలకలగూడ పోలీసుల చొరవను స్థానికులు అభినందించారు.

